తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఎస్వీబిసిలో ఒకే సమగ్రసాఫ్ట్‌వేర్‌తో సమన్వయం
-టిటిడి ఈఓ సింఘాల్

తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త: టిటిడిధార్మిక కార్యక్రమాలు, ఆలయాల్లో జరిగే అన్ని కార్యక్రమాలను ప్రసారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎస్వీబిసిని ఈ ఆఫీస్‌ద్వారా నిర్వహించాలని టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ ఆదేశించారు. ఎస్వీబిసిలోని మానవవనరులు, ఆర్థిక వ్యవహారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్‌వేర్‌లో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను తీసుకురావాలన్నారు. బుధవారం సాయంత్రం టిటిడి పరిపాలనభవనంలో ఎస్వీబిసి సిఇఓ ఫణికుమార్‌నాయుడు, ఎస్ఎసిఎఓ బాలాజీతో కలసి ఈఓ సింఘాల్ సమీక్షించారు.

ప్రజలకు పార్టీని చేరువచేయండి
-బిజెపి జెండా ఆవిష్కరణలో మాధవ్

తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త: తిరుపతిలో పార్టీని ప్రజలకు చేరువగా తీసుకెళ్ళాలని, ప్రజలతో మమేకమై పనిచేయాలని బిజెపిరాష్ట్ర చీఫ్ మాదవ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో బిజెపి పథకాలు, ప్రధాని మోదీ సంక్షేమం అమలు తెలియజేయాలన్నారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతి ఆర్‌సి రోడ్డులో పార్టీ జెండా ఆవిష్కరించారు. అన్ని వర్గాల ప్రజలకు నేతలు అందుబాటులోఉండాలన్నారు. బిజెపి నాయకులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, గుండాలగోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, పొనగంటి భాస్కర్, వరప్రసాద్, మల్లారపురవిప్రసాద్; నాగోతు హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

"కల్తీ" కుట్రలో కీలకం ఎవరు!?

-విచారణలో వైవి ఏం చెప్పనున్నారు??
-బోలేబాబా డెయిరీ మేనేజర్ కోసం ఆరా

తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త: తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా అయిన, వినియోగించిన కల్తీనెయ్యి కుట్రలో కీలకం ఎవరనేది ఇప్పుడు సిట్ అధికారుల విచారణలో వెల్లడికానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి బాగోతంలో విచారణకు రెండురోజులు హాజరైన మాజీ ఈఓ ఏవి ధర్మారెడ్డి కీలక విషయాలను సిట్‌కు వెల్లడించారనేది సమాచారం. బుధవారం సాయంత్రం సిట్ కార్యాలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇచ్చానని, విచారణకు సహకరించానని తెలిపారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వహించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తనను కూడా విచారణ చేశారన్నారు. విచారణకు సంబంధించిన కొన్ని అవాస్తవాలతె భక్తులను పక్కదారి పట్టించవద్దని ,భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. 2020నుండి 2024వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదే నెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో గత బోర్డు పెద్దలు, గత అధికారులు ఎరక్కపోయి ఇరుక్కోబోతున్నారా?అనే అనుమానాలు ఇప్పుడు రసవత్తరంగా మారాయి. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని బుధవారం మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు విచారణలో తెలిపినట్లు తెలుస్తోంది. కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరు విప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ఉత్కంఠగా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారని తెలిసింది. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి ,ప్రోద్బలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్‌ముందు వెల్లడించారనేది సమాచారం. అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా బాగోతం పూర్తిగా తేల్చేపనిలో సిట్ వేగవంతమైన విచారణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కల్తీనెయ్యి సరఫరాలో కీలక నిందితుడు, బోలే బాబాడెయిరీ మేనేజర్ కరీముల్ల కోసం సిట్ బృందాలు వేట మొదలుపెట్టారు.సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆదఆరంగా శ్రీకాళహస్తి, చెన్నైలో సిట్ అధికారులుదర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో అపూర్వచావడ అల్లుడు ఏ5గా ఉన్నాడు.

అర్హులందరికీ ఇళ్ళు

- సిఎం వర్చువల్ విధానంలో ప్రారంభించిన పిఎం అవాస్ యోజన ఇళ్ళ గృహప్రవేశాల కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి సిద్ధంగా వుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాయచోటిలో పిఎం అవాస్ యోజన కింద రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 3 లక్షల ఇళ్ళకు వర్చువల్ విధానంలో గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిమ్మసముద్రంలో గృహ ప్రవేశాల కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, కలెక్టర్ సుమిత్‌కుమార్, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలు వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు లేని పేదవారికి ఇల్లు మంజూరు చేయాలనే ఉద్దేశంతో పిఎం ఆవాస్ యోజన కింద ఇళ్ళ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిస్తుదన్నారు. ప్రభుత్వ భూములను చాలా కాలంగా తమ అనుభవం కలిగిన వారికి అనుభవ పత్రం మంజూరు చేయాలని, తద్వారా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి గ్రామ కంఠం, ప్రభుత్వ పరంబోకు స్థలంలో అనుభవపత్రాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం నవంబర్ 30వ తేదీ వరకు అవకాశం కల్పించిందని, అప్పటిలోపు ఇళ్ళ నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యతా క్రమంలో లబ్దిదారులను గుర్తించి ఇల్లు మంజూరు చేస్తోందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పిఎంఏవై 1.0 కింద ఇప్పటి వరకు 10,168 గృహాలకు సిఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నేడు గృహప్రవేశం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తపన పడే వ్యక్తి సిఎం నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థికంగా ఇబ్బందులు వున్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, హౌసింగ్ పిడి ఎన్.సుబ్రమణ్యం, హౌసింగ్ ఇఇ శంకరప్ప, ఎఇ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పిఎం అవాస్ యోజన ఇళ్ళకు గృహప్రవేశాలు చేస్తున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తదితరులు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు దుర్మరణం

ఫైల్‌ఫోటోలు

తిరుపతి, నవంబర్ 12 ప్రభాతవార్త: తిరుపతి - చెన్నై జాతీయ రహదారిలో వడమాలపేట మండలం తడుకు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. తడుకు రైల్వేస్టేషన్ వద్ద నడిచి వెళుతున్న ఇద్దరు వ్యక్తులపై గుర్తుతెలియని వాహనం దూసుకెళ్లింది. దీంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో ఒకరు విజయపురం మండలం కె.వి.పురం గ్రామానికి చెందిన రంజిత్‌నాయుడు(52), మరొకరు వడమాలపేట మండలం గూళూరుకు చెందిన బాబురాజు అలియాస్ నరసింహరాజుగా గుర్తించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఉదయం మహాపూర్ణహుతి, కలశ ఉద్వాసన, స్వామివారికి అభిషేకం తదితర పూజాది కార్యక్రమాలతో సోమవారం నుండి మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు బుధవారం ఉదయం అపప్రద యాగపూజ, మండలేశ్వర పూజ, మహా పవిత్ర సమర్పణ, మహాపూర్ణహుతి, కలశ ఉద్వాసన, ప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలను రుత్విక్కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రధాన కలశంలోని పవిత్ర జలంతో స్వామి వారి మూల విరాట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభం, స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పవిత్ర మాలలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ కె.పెంచల కిషోర్, ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, ఎఇఓ రవీంద్రబాబు, సూపరిటెండెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్‌ఇన్స్ పెక్టర్లు బాలాజీనాయుడు, చిట్టిబాబులు, రుత్విక్కులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

ఆఫరేషన్ స్వర్ణ - నది ప్రక్షాళనకు కొత్త ఊపు

- తుడా చైర్మెన్ డాలర్ దివాకర్‌రెడ్డి

తిరుపతిరూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త: తిరుపతి నగరం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుందని, అన్ని అడ్డంకులు అధిగమిస్తూ "ఆఫరేషన్ స్వర్ణ" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మకంతో స్వర్ణముఖినది ప్రక్షాళన బాధ్యతలను తనకు అప్పగించారన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా తరహాలో ముందుకు సాగుతామని తెలిపారు. స్వర్ణముఖి నదిని పూర్తిగా శుద్ధి చేసి, పునరుజ్జీవింపజేయడం మాలక్ష్యమని తెలిపారు. స్వర్ణముఖి నది అక్రమణల తొలగింపు, నదీ పరిరక్షణలో భాగంగా డ్రోన్ సర్వే ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. త్వరలో ప్రక్షాళన పనులు ప్రారంభమైతాయని తెలిపారు. తిరుపతి నగరాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శెట్టిపల్లిలో మొత్తం 68 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తుడా చైర్మెన్ తెలిపారు. ఈ భూమినిలో 48 నుండి 50 ఎకరాల భూమిలో సుమారు 1800 గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 320మంది రైతులకు లాటరీ పద్ధతిలో స్థలాలు కేటాయింపు జరుగుతుందన్నారు. పారదర్శకంగా, పక్షపాతం లేకుండా ఈ ప్రక్రియను కొనసాగిస్తామని వివరించారు.

శాశ్వత పరిష్కార దిశగా.... అవిలాల చెరువు

అవిలాల చెరువును వినాయకసాగర్ తరహాలో అభివృద్ధి చేస్తున్నామని తుడా చైర్మెన్ తెలిపారు. తిరుపతిలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంగా 70-80 శాతం నీటి వనరులను సుస్థిరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వానా కాలంలో తిరుపతి మునిగిపోకుండా ఉండేందుకు పేరూరు నుండి కశంకాల్వ ద్వారా నీటి ప్రవాహాన్ని నియంత్రించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.

గరుడ వారధిపై భద్రత చర్యలు

గరుడ వారధిపై ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా మునిసిపల్ అధికారులతో కలిసి అల్యూమినియం రైలింగ్‌ల ఏర్పాటు చేపడుతున్నామని తుడా చైర్మెన్ డాలర్ దివాకర్ రెడ్డి తెలిపారు. తుడా చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అభివృద్ధి, ప్రజా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

పర్యాటక రంగం విస్తరణ - కొత్త హోటల్స్‌తో తిరుపతి ఆకర్షణ

2019-2024 మధ్యకాలంలో అభివృద్ధి నిలిచిపోయిన, కేవలం 18 నెలల్లో తిరుపతిలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని తుడ చైర్మెన్ తెలిపారు. మరియట్, లెమన్ ట్రీ వంటి స్టార్ హోటల్స్ ప్రారంభమైనట్లు తెలిపారు. త్వరలో నోవాటెల్, పార్క్, కోర్టుయార్డ్ హోటల్స్ ప్రారంభకానున్నాయని తెలిపారు. ఈ హోటల్స్ ద్వారా పర్యాటక రంగం విస్తరిస్తుందని తెలిపారు. తిరుపతి అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అవతరిస్తుందని తెలిపారు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తిరుపతి మరింత అందంగా సుస్థిరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు దివాకర్‌రెడ్డి తెలిపారు.

వృద్ధురాలు విమలమ్మ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లిలో ఈనెల 10వ తేదీ సోమవారం జరిగిన విమలమ్మ హత్య కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు కల్లూరు జయరామయ్య తెలిపారు. ఎల్లంకివారిపల్లెలో ఈనెల 10వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో కళావతి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తి వచ్చి కళావతి మెడలో బంగారు చైను లాక్కుని ఆ తోపులాటలో అడ్డువచ్చిన విమలమ్మను హత్య చేయడం జరిగింది. సమాచారం అందుకున్న కల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పై అధికారులకు తెలియపరచగా క్లూస్ టీం పిలిపించి దర్యాప్తు చేపట్టారు. చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పి సాయినాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి కల్లూరు సీఐ జయరామయ్య ఎస్సై వెంకటేశ్వర్లు సుబ్బారెడ్డి పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గోపన్నగారిపల్లి చెందిన మోహన్ పాల్పడినట్టు దర్యాప్తులో తేలింది ఈనెల 11వ తేదీ మంగళవారం సాయంత్రం ముద్దాయి మోహన్ను పులిచెర్ల రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద 27 గ్రాముల బంగారు చైన్ ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. ఈ హత్య కేసును 24 గంటల్లో చేదించి ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు చిత్తూరు ఎస్పీ అభినందించారు. అరెస్ట్ అనంతరం బుధవారం పాకాల కోర్టు నందు ముద్దాయిని హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

పటేల్ ఘనతతోనే సంస్థానాలు దేశంలో విలీనం

చిత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యానంతరం రాజరిక, నవాబ్ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. చిత్తూరు గాంధీ విగ్రహ కూడలిలో బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జిల్లా స్థాయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని, స్వాతంత్ర్యానంతరం రక్తం చిందకుండా చర్చల ద్వారా కాశ్మీర్, హైదరాబాద్‌లో కొనసాగిన రాజరిక సంస్థానాలను దేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లబాయ్‌పటేల్ విశేష కృషి చేశారన్నారు.

ఆహార భద్రత చట్టం అమల్లో నిర్లక్ష్యం తగదు

వడమాలపేట, నవంబరు 12 ప్రభాతవార్త: జాతీయ ఆహార భదత్రా చట్టం అమల్లో నిర్లక్ష్యం ఉండకూడదని ఏపీ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యుడు కాంతా రావు పేర్కొన్నారు. జాతీయ ఆహార భదత్రాపథకం 2013 అమల్లో భాగంగా వడమాలపేట మండలం లోని ఎస్‌బీఆర్ పురం, వడమాలపేట పాఠశాలలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి అమలు తీరును ఆయన పరిశీలించారు. పాఠశాలలో బుధవా రం మెను ప్రకారం ఆహార పదార్థాలు ఉన్నాయా..లేదా...పరిశీలించి పిల్లలతో పాటు ఆహారాన్ని భుజించారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. బియ్యం, గుడ్లు, చిక్కిలు, సరకుల నిల్వ నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా చౌక దుకాణాలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు తనికీ చేసి పేదలకు అందుతున్న పీడీఎస్‌బియ్యం, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును సమీక్షించారు. పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు, కమ్యూనిటీ మొబలైసింగ్ ఆఫీసర్ సురేష్, మండల రెవెన్యూ అధికారిణి జరీనా, మండల పరిపాలనా అధికారి హరినాథ్‌బాబు, మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కెంచనబళ్లలో ఘనంగా సామూహిక గృహ ప్రవేశాలు !!

రామకుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం నిజం చేస్తోందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మండలం లోని కెంచనబళ్లలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని లబ్దిదారుల సమక్షం లో ఘనంగా నిర్వహించారు. పిఎంఎవై 2.0పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి నిర్మాణంకు 2.50లక్షలు అందిస్తున్నాయన్నారు. ఇళ్లు లేని పేదలు ఈ పథకానికి అర్హులుగా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, పట్ట నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో వైస్‌ఛైర్మన్ విశ్వనాథ్, రామూర్తి, చిన్నికృష్ణ, కృష్ణానాయక్, గుర్రప్ప, శ్రీనివాసులురెడ్డి, వెంకటరామగౌడు, నాగభూషణం, రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ మీద నిర్మించుకున్న ఇళ్ళు

పక్కా గృహాలు నిర్మించుకునే వరకు రెవెన్యూశాఖకు కనపడదా?

కాలువలు ఆక్రమించుకున్నా పట్టించుకోరు!

తొట్టంబేడు,నవంబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణానికి కూత వేటు దూరంలో తొట్టంబేడు మండలం ఉంది.మండలానికి సంబందించి కోట్లాది రూపాయల విలువ కల్గిన భూములను కొందరు రాజకీయ నాయకుల మద్దతుతో పంట కాలువలు ఆక్రమించుకొని బహుళ అంతస్థుల భవనాలు నిర్మించుకున్నారు. తొట్టంబేడును ఏక చ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన గత రెవెన్యూ పాలకులు రాజకీయ నాయకుల ఆదేశాలే శాసనాలుగా భావించి ఆచరించారు. తత్ఫలితంగా కాలువలు పక్కాగృహాలుగా మారాయి.నేడు వర్షాలు వస్తే కాలువలో నీరు పారక పై భాగంలో ఉన్న కాలనీలు ముంపుకు గురయ్యే ప్రమాదం చోటు చేసుకుంది. రెవెన్యూశాఖ ఉదాసీనత నేడు వ్యవస్థకు శాపంగా మారింది.మరి నేడు ఈ భవనాలు కొట్టగలరా? ఈదుల గుంట నుంచి మంచినీళ్ళ గుంటలోకి నీళ్ళు పారటానికి కాలువ ఉండేది. అయితే గత వైకాపా పాలనలో ఈ కాలువ అక్రమణలకు గురైంది. కాలువను తలా కొంచెం అన్నట్లు పంచుకున్నారు. రోడ్డు పక్కన పెద్ద గోదాము నిర్మిస్తే అధికారులు స్పందించలేదు.దాంతో వెనుకనే కాలువను ఆక్రమించుకొని పక్కాగా నివాస గృహాలు నిర్వహించుకున్నారు. దాంతో కాలువ స్వరూపం పూర్తిగా మారిపోయింది.ఈ దుల గుంట సర్వేనెంబర్ 20,21,22లలో పరిధిలో 105లింకుల కాలువ ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. నేడు దీని స్వరూపం పూర్తిగా మారిపోయింది. కనీసం 5అడుగులు కూడా మిగల్చకుండా నిర్మాణాలు సాగాయి.ఈదుల గుంటకు పనస కాలువ నుంచి వర్షం నీరు చేరుతుంది. ఈ పరిస్థితి ఎలా ఉన్నా కాలువలు ఆక్రమణలకు గుంయ్యాయి.ఈదులగుంట చెరువునుంచి పద్మాలయ చెరువుకు చేరుతుంది. ఆక్రమణలతో ఈ పరిసరాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది.

ఇది లింక్‌చెరువు:

నాడు రాజులు నిర్మించిన చెరువు లింక్ చెరువుగా ఉంది.ఈదుల గుంట నుంచి మంచినీళ్ళ గుంట ఇక్కడ నుంచి అయ్యలనాడు చెరువు అక్కడ నుంచి కన్నలి చెరువులకు వర్షపు నీరు చేరుతుంది. ఇక్కడ కాలువలు ఆక్రమణలకు గురవ్వటంతో ఈ ఏడాది వర్షపు నీరు బయటకు వెళ్ళలేని దుస్థితి చోటు చేసుకుంది. దాంతో ప లు కాలనీలు ముంపుకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ ఆక్రమణలను గత పాలకులు,అధికారులు విచ్చల విడిగి ప్రోత్సహించారు. మరి నేడు వాటిని తొలగించగలరా? చర్యలు తీసుకున్నా ప్రయోజనం ఏమిటి? అనేది చర్చనీయాంశంగామారింది.

నూలుకుంటలో కళాజాత కార్యక్రమం

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) అధ్వర్యంలో మండలంలోని నూలు కుంట గ్రామంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాకారులు సోలార్, గృహ నిర్మాణం, పరిశ్రమలు, వీధి లైట్లు, కృష్ణాజలాలు, పెన్షన్లు, గోకులం షెడ్లు, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

కాణిపాకం ఆలయానికి 35 బ్రాడ్ గేట్లు విరాళం

కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంకు తిరుపతి నాగార్జున సిమెంటు వారు 35 బ్రాడ్ గేట్లను విరాళంగా అందజేశారు. దేవస్థానం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి నాగార్జున సిమెంట్ మేనేజర్ నందన్ అనే భక్తుడు ఈ గేట్లను విరాళంగా అందజేవారు. వీటిని దేవస్థానం ఇఇ వెంకటనారాయణకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అరగొండలో పంచాయతీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ

తవణంపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అరగొండ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బందికి బుధవారం యూనిఫాంలు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశం కార్యక్రమంలో యూనిఫాంలు అందజేశారు. అలాగే పంచాయతీ పరిధిలోని వార్డు సభ్యులకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక మాజీ సర్పంచ్ జి.కరీమ్ ముఖ్య అతిథిగా పాల్గొని యూనిఫాంలు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, ఇఓపిఆర్డీ రాజశేఖర్, సర్పంచ్ మల్లుదొరై, కార్యదర్శి మురగేషన్, నాయకులు ప్రశాంత్‌కుమార్, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి ఇంటర్మీటియేట్‌లో వంద శాతం ఉత్తీర్ణత

చిత్తూరుహెల్త్, నవంబర్ 12 ప్రభాతవార్త: జిల్లాలోని కెవిబిజిలో ఇంటర్మీడియేట్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు మార్చిలో జరుగనున్న పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా సమగ్రశిక్ష ఎసిపి వెంకట రమణ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికలో భాగంగా కెజిబివిలోని ఇంటర్మీడియేట్ ఫస్టియర్ విద్యార్థుల కోసం రూపొందించిన స్పెషల్ మెటీరియల్‌ను సమగ్రశిక్ష ఎసిపి వెంకటరమణ ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 8 కెజిబివిల్లో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం 320 మంది విద్యార్థినిలు విద్య నభ్యసిస్తున్నారని వీరందరు పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే కెజిబివిల్లో విద్యార్థులకు విద్య బోధనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా జరిగేలా చూడాలని జిసిడిఓ ఇంద్రాణిని ఆయన ఆదేశించారు. అలాగే వచ్చిన మెటీరియల్‌ను విద్యార్థులకు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు

న్యూమోనియా ప్రాణాంతకమైనది

కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల పిల్లల్లో మరణాలు సంభవించడానికి కారణం న్యూమోనియా వ్యాధని, దీని బారిన పడకపోతే బాల్యం బాగుంటుందని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ న్యూమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నపిల్లల తల్లిదండ్రులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఆయన వారితో మాట్లాడుతూ న్యూమోనియా అనేది ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అన్నారు. ఇది బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగస్ వంటి సూక్ష్మ జీవుల వల్ల సంభవిస్తుందని తెలిపారు. సమావేశంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, సిబ్బంది జ్యోతికుమార్, ఫెమిలా, రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి బాలుర వసతి గృహంలో ఆర్‌ఓ ప్లాంట్

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త శ్రీకాళహస్తి లోని బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు స్వచ్ఛ మైన మంచినీటిని అందించుటకు శాసనసభ్యుడు సుధీ ర్‌రెడ్డి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. ఓ వైపు గ్రామాల్లో మంచినీటి ప్రభావం,మరో వైపు పట్టణంలోని పలు ప్రాంతాల్లో, విద్యాసంస్థల్లో ఆర్‌ఓ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆర్‌ఓ ప్లాంట్‌ను ఎంఎల్ఏ ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటి గ్లాస్ నీటిని ఎంఎల్ఏ తాగి రుచి చూసారు.ఎంఎల్ఏను సాంఘీక సంక్షేమ శాఖ అధికారి మునీంద్రబాబు స్వాగతం చెప్పారు.ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏతో కంఠా రమేష్, విజయకుమార్,పోలూరు శ్రీనివాసులు, షాకీర్ అలి,ఖలీల్ పాల్గొన్నారు.

పీపీపీ పద్ధతి నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి

- వైకాపా చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుచానూరు, నవంబర్ 12, ప్రభాతవార్త

పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరులో ఘంట సాల విగ్రహం నుండి తిరుచానూరు పంచాయతీ కార్యాలయం వరకు వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిరుచానూరు పంచాయతీ కార్యదర్శికి నిరసన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యకర్తలు, మండల కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ డైరెక్టర్‌ని సన్మానించిన టీడీపీ నాయకులు

విజయపురం,నవంబరు 12 ప్రభాతవార్త: ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చినబాబును తిరుపతిలోని ఆయన స్వగృహంలో బుధవారం టీడీపీ నాయకులు పూల మాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పదవి వరించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్,చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, నాయకులు కొండూరు దామోధరం, లోకేష్ రాజు, భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఇగోలతో మురిగిపోతున్న నిధులు : ఎంపిపి

కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త

పులిచెర్ల మండలంలో రాజకీయ ఇగోలతో మండల నిధులు మురిగిపోతున్నాయని ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో జరిగే అధికారిక కార్యక్రమాలను ఐసిడిఎస్, ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రజా ప్రతినిధులకు చెప్పకపోవడం సరికాదన్నారు. సిడిపిఓ ఉపాధి ఏపీవో జవాబులు చెబుతుండగా ఎంపీపీ ఇది మంచి పద్ధతి కాదని, తప్పనిసరిగా మీ విధులు మీరు నిర్వహించి సమాచారం ఇవ్వాలని లేకపోతే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని అన్నారు. ఎంపీడీవో రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అధికారులు, కార్యదర్శులు అధికారిక కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా చెప్పాలని గట్టిగా చెప్పారు. తాసిల్దార్ జయసింహ మాట్లాడుతూ మండలంలో కొన్ని చౌక దుకాణాల్లో స్టాక్ తక్కువ ఉన్న విషయం గుర్తించామని తదుపరి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ముందుకి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఎంఈఓ పోకలతాతయ్య మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో విద్యాబోధన జరుగుతున్నదని అన్నారు. రాయవారిపల్లి సర్పంచ్ మునిరత్నం మాట్లాడుతూ తమ పంచాయతీలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వమంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యుత్ కనెక్షన్ కోసం ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని పేద సర్పంచ్‌ను అని ఇలా చేయడం భావ్యం కాదన్నారు. మతుకువారిపల్లి సర్పంచ్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ మతుకువారిపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని వెంకటదాసరి పల్లి రైతు భరోసా కేంద్రంలో కలపడం రైతులకు ఇబ్బందికరంగా ఉందని అన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు మంజుల ఉషారాణి, రెడ్డి బాబుల్లా, పోకల చంద్ర, భార్గవి, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, జూనియర్ అసిస్టెంట్ జ్యోతిర్మయి, సర్పంచులు మండల సాయాధికారులు పాల్గొన్నారు.

ఎనర్జీ అసిస్టెంట్లు ఎవరి మాట వినడం లేదు - డిప్యూటీ ఎంపీడీవో ఆవేదన

మండల సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో హరి మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్లు ఎవరి మాట వినటం లేదని, పంచాయతీలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళితే ఇది మా జాబ్ చాట్ కాదని నిర్లక్ష్యంగా జవాబు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

చెరుకువారిపల్లెకు జన్ భాగ్ దారి అవార్డు

సదుం నవంబర్ 12 ప్రభాతవార్త చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లె వాటర్షెడ్ ప్రాజెక్టుకు జెన్బాగ్ దారి అవార్డు లభించింది. మంగళవారం గుంటూరులో నిర్వహించిన వాటర్షెడ్ నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా అవార్డు వచ్చింది. చిత్తూరు జిల్లా డ్రామా పీడీ రవికుమార్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సదుము మండలం చెరుకువారిపల్లె వాటర్షెడ్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో 211 పనులు చేపట్టి 3. 28 కోట్లు ఖర్చు చేశారు. దీని ద్వారా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని 617 మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఈ అవార్డుతో చెరుకువారిపల్లె వాటర్ షెడ్ పథకం కింద మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు మరో 20 లక్షల రూపాయలు మంత్రులు అందజేశారు. ఈ నిధులను సహజ వనరుల యజమాన్యం కింద ఉపయోగించుకోవాలని డ్రామా పీడీ రవికుమార్ తెలిపారు.

వైకాపా ర్యాలీలో సదం నుంచి పాల్గొన్న దళిత సంఘాలు

సదుం నవంబర్ 12 ప్రభాతవా ర్త

రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పుంగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన మరియు వినతి పత్రం సమర్పణ కార్యక్రమం పుంగనూరులో నిర్వహించారు . ఇందులో సదుం మండలం నుంచి ఎస్సీ ఎస్టీ సంఘాలు మరియు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు మల్లారపు మధు, వెంకటస్వామి, చిన్న రాయుడు, బ్యాంకు రెడ్డప్ప, ఎం సీతాపతి, గిరిజన నాయకులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్, రాజు నాయక్, రాజు నాయక్, ప్రభాకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, డాబా శీనా నాయక్, శ్రీరాముల నాయక్, మనోజ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ పార్టీలో సస్పెండ్ అయిన వ్యక్తి బిజెపిలో చేరిక

పాలసముద్రం, నవంబర్ 12 ప్రభాతవార్త

పాలసముద్రం మండల ఎంపీపీ భర్త శివ ప్రకాష్ రాజు బిజెపి పార్టీలో చేరారు. పదేళ్లుగా వైయస్సార్ పార్టీలో ఉంటూ అనేక పదవులు అనుభవిస్తూ అతని భార్యకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి గెలిపించిన పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేయడంతో గమనించిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కృపాలక్ష్మి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డికి తెలపడంతో స్పందించిన వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు పార్టీ నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బుధవారం బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ సమక్షంలో బిజెపి పార్టీలో చేరాడు. భార్య ఎంపీపీ వైఎస్ఆర్ పార్టీ భర్త బిజెపి పార్టీ ..నిన్నటిదాకా ఓడిన వైఎస్ఆర్ పార్టీలో ఉండి అధికారం చలాయించి ఇప్పుడు పదవి కాలం ముగియడానికి దగ్గర పడడంతో కొత్త రాజకీయంలో భాగంగా నేడు కూటమి పార్టీలో చేరడాన్ని స్థాని కులు చర్చించుకుం టున్నారు.ఇ

రైతులను కూర్చొని పెట్టి పరిష్కరించిన తాసిల్దార్ రమేష్ బాబు

పూతలపట్టు, నవంబర్ 12, ప్రభాతవార్త

తాసిల్దార్ కార్యాలయంకు సమస్యలపై వచ్చిన రైతులను కూర్చొని పెట్టి రైతులు ప్రతి ఒక సామాన్యుడిని దగ్గరకు తీసుకొని వారి సమస్యలు చెప్పింది 10 నిమిషాలు కానీ 20 నిమిషాలు కానీ వివరంగా విని తాసిల్దార్ రమేష్ బాబు పరిష్కారం చూపుతున్నారు. నిర్దేశించిన కాల పరిమితులలో సమస్యలపై రైతుల అందిన అర్జీలను పరిశీలించి పక్కాగా న్యాయం చేయాలని విఆర్ఓలకు తాసిల్దార్ రమేష్ బాబు ఆదేశించారు. పూతలపట్టు మండల ప్రజలు అక్కడక్కడ తాసిల్దార్ గురించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానివి ఇప్పుడు పరిష్కారం అవుతున్నాయి. మండల రైతులు గ్రామాల గ్రామస్తులు కొనియాడుతున్నారు.

నిరుద్యోగ యువత కోసమే కుప్పానికి పరిశ్రమలు

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త కుప్పం ప్రాంతంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే సిఎం చంద్రబాబునాయుడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో కుప్పానికి పరిశ్రమలు తీసుకువస్తున్నారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కడ అధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలో హొసూరుకు చెందిన రాండ్‌స్టడ్ మెటీరియల్స్ కన్సల్టెన్సీ అధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈమేళాను డా॥ కంచర్ల ప్రారంభించి ప్రసంగించారు. ఇదివరకే యువత కోసం జాబ్ మేళాలు నిర్వహించామన్నారు. ఈ ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2027 మార్చి కల్లా కుప్పంలో దాదాపు చాలావరకు పరిశ్రమలు మొదలవుతాయన్నారు. తద్వారా కుప్పంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్‌ఛైర్మన్ సెల్వరాజ్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యులు సుగుణమ్మ,సతీష్, జనసేన నరేష్, బిజెపి తులసినాథ్, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత కుప్పం సాధనే లక్ష్యం - కమీషనర్

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్లాస్టిక్ రహిత కుప్పం సాధనే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆదేశాలతో ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రిసోర్స్ పర్సన్ డా॥ శ్రీనివాస్‌చే సచివాలయ, మెప్మా సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్‌ఛైర్మన్ సెల్వరాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ ఎంతో కీలకమన్నారు. చెత్తను ప్రజలు వేరు చేసి మున్సిపాలిటీ సిబ్బందికి అందించాలని కోరారు. ఈ విషయంగా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అనంతరం తడి,పొడి చెత్త సేకరణపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయంను ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా కమీషనర్ ప్రకటించి సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, ఎఇ ఆంజనేయులు, సచివాలయ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్.. నగదు స్వాధీనం

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని మల్లానూరు సమీపంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సిఐ శంకరయ్య తెలిపారు. వారినుంచి రూ 25600లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలోఎవరైనాఅసాంఘీక,చట ట్టవ్యతిరేకకార్యకలాపాలకుపాల్పడితేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలి

- ద్రవిడ వర్సిటీ విసి ఆచార్య ఎం.దొరస్వామి

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని ద్రవిడ వర్సిటీ వి.సి.ఆచార్య ఎం.దొరస్వామి సూచించారు. బుధవారం వర్సిటీలో యుజి విద్యా ర్థులకు ఫ్రెషర్స్‌డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. వి.సి. మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఆటలపై కూడా మక్కువ చూపాలన్నారు. రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వర్సిటీలోని కంప్యూటర్, ఇతర ప్రయోగశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ఆచార్య శ్రవణ కుమార్, ప్రిన్సిపాల్ ఆచార్య విజయవర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ డా॥ హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలోప్రకటనకష్టపడేవారికి

శాంతిపురం, నవంబర్ 12 ప్రభాతవార్త తెలుగు దేశం పార్టీలో కష్టపడేవారికి సిఎం చంద్రబాబు నాయుడు తప్పక గుర్తింపు ఇస్తారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గురువారం కుప్పంలో జరిగే నూతన కార్యవర్గాల ప్రమాణసీ ్వకార జయ ప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు జనార్ధనరెడ్డి, విశ్వ నాథనాయుడు, గోపాల్, మణి,లోకి,చంద్ర, రాజేంద్ర, నాగరాజు, రమేష్, రాజు,బాలు, అనసూయ పాల్గొన్నారు.

పార్టీలో సమన్వయంతో పనిచేయండి: బిజెపి చీఫ్ మాధవ్

తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త:

పార్టీలో అందరూ కలసి సమన్వయంతో పనిచేసి బలోపేతంకావాలని బిజెపి చీఫ్ మాదవ్ సూచించారు. తిరుపతి పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం రైల్వేస్టేషన్‌కు విచ్చేసిన మాధవ్‌కు బిజెపి నాయకులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, గుండాలగోపీనాథరెడ్డి, తొండమనాటి

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రైతుల కష్టాలు తొలగించేందుకే కృష్ణాజలాలు - ఎమ్మెల్సీ కంచర్ల

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త కుప్పం నియోజకవర్గంలో రైతుల కష్టాలు, కరువు ఛాయలు తొలగించేందుకే సిఎం చంద్రబాబునాయుడు అభినవ భగీరథుడిగా మారి హంద్రీ-నీవా కాలువలద్వారా కృష్ణాజలాలు తీసుకువచ్చారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకా ంత్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక డికెపల్లి చెరువును ఆయన పరిశీలించారు. కృష్ణాజలాలు చెరువుకు వచ్చి నిండుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దాదాపు 780కి.మీ.లదూరంలో 1500అడుగుల ఎత్తులో ఉన్న కుప్పానికి కృష్ణాజలాలు తేవడం ఓ చరిత్ర అన్నారు. కృష్ణాజలాలతో కుప్పం ప్రాంతంలో అన్నిచెరువులు నిండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు నిరంతరం కుప్పం ప్రజల అభ్యున్నతికై తపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు వేలు,సోమశేఖర్,క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్లు తిరుమగళ్, వేణుగోపాల్,నేతలు డా॥ వెంకటేష్, సతే ్యంద్రశేఖర్, డికెపల్లి మణి,నబీ, నాను, సోమశేఖర్ పాల్గొన్నారు.

ఆరంభంలో గుర్తిస్తే క్యాన్సర్ కూడా అంతం

పుంగనూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ పెద్ద కష్టమేమీ కాదని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య భాను స్పష్టం చేశారు. బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్విమ్స్ పింక్ బస్సు సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిబిరంలో ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి లక్షణాల పట్ల ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పొగ త్రాగడం, మద్యం సేవించడం, అనారోగ్యకర ఆహారం, వ్యాయామం లోపించడం వంటి అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యనిపుణులు పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా సలహాలు, బ్రోచర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాన్నబాల గణేష్ కార్యదర్శి సి.ఎస్ రాజారెడ్డి ముత్యాలు ఆవుల కిట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు

దాత సహకారంతో పార్కింగ్ షెడ్డు

పుంగనూరు రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త

పట్టణంలోని బసవరాజ ప్రభుత్వ బాలికల కళాశాలలో దాత విజయ్ భాస్కర్ సుమారు రూ.60 వేల ఖర్చుతో పార్కింగ్ షెడ్ ఏర్పాటుచేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ వాహనాలు ఉంచుకునే పార్కింగ్ ప్రాంగణానికి ఆధునిక సౌకర్యాలతో షెడ్డు నిర్మించి అందించారు. ఈ సదుపాయం ఏర్పాటుతో వర్షం, ఎండలో వాహనాలు రక్షితంగా ఉండే అవకాశం లభించింది. విజయ్ భాస్కర్ చేసిన ఈ సేవను కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షంతో స్వాగతించారు. విద్యా రంగం అభివృద్ధికి తన వంతు సహకారం అందించిన ఆయన సేవ సమాజానికి స్ఫూర్తిదాయకమనిఉపాధ్యాయులు పేర్కొన్నారు. కళాశాల సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

న్యూమోనియా పట్ల అజాగ్రత్త వద్దు

పుంగనూరు రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త

ఊపిరితిత్తులకు విపరీతమైన శ్రమ కల్పించే నిమ

తిరుపతి డివిజన్

ఉనికి కోసమే వైసీపీ ఉద్యమం

సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న వైసీపీ ఉద్యమాల పేరిట నాటకాలు ఆడుతోందని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను, యువతను రెచ్చగొట్టడానికి వైసీపీ ర్యాలీలు చేస్తుందని అన్నారు. వైసీపీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేస్తుందంటూ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. పీపీపీ విధానం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఎటువంటినష్టం జరగదని పేర్కొన్నారు. కళాశాలలోకన్వీనర్ కోటా కింద 50 శాతం విద్యార్థులకు సీట్లు వస్తాయని తెలియజేశారు. విద్యార్థులను, యువతను రెచ్చగొట్టే రాజకీయం చేయాలని వైసీపీ చూడడం సిగ్గు చేటన్నారు.

యువతే దేశ సంపద

టిటిడి పాలక మండలి సభ్యులు జి.భాను ప్రకాష్‌రెడ్డి

తిరుపతి హెల్త్, నవంబర్ 12, ప్రభాతవవార్త

ప్రపంచంలో ఏ దేశానికి లేనంతగా భారతదేశంకు అత్యధికంగా యువత ఉన్నదని, ఆ యువతే ఈ దేశానికి సంపద అని టిటిడి పాలక మండలి సభ్యులు జి. భానుప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి మహతి ఆడిటరియంలో అ ఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ విద్యార్థి అభినందన సభ కు అయన ముఖ్య అతిధిగాహాజరైయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ యువత చదువుకు ప్రాధాన్యాత ఇవ్వాలని, చదువు ద్వారా మాత్రమే సంఘంలో గౌరవం కలుగుతుందని, ఎంత కష్టమైన చదువును విడిచి పెట్టవద్దని తెలిపారు. నగరంలోని పలు విశ్వావిద్యాలయలు, ప్రైవేటు కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీ వెంకటేశ్వర ప్రతిభ పురస్కార్ అవార్డులు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ శ్రీ వెంకటేశ్వర ప్రతిభ పురస్కార్ అవార్డులు, జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విసి నర్సింగారావు, దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ ఆర్ఎస్ఎస్ భరత్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి, డాక్టర్ లక్ష్మినారాయణ డాక్టర్ వెంకట రమణయ్య, వై సురేంద్రబాబు, సాయి సత్యనారాయణ, డాక్టర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

పాఠశాల బస్సులను తనికీ చేసిన ఎంవి ఇన్స్పెక్టర్

పరిమితికి మించి విద్యార్థులు: కేసు నమోదు

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పరిసరాల్లో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల బస్సులపై మోటార్ వెహికల్ శాఖ, పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం తనిఖీల్లో రెండు బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులుండటంతో వారిపై కేసులు నమోదు చేసారు. ఇటీవల మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదరం నాయుడు పాఠశాల యాజమాన్యాలతో సమీక్షించారు. వారికి స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. బస్సులను కండీషన్‌లో పెట్టుకోమని సూచించారు. తనిఖీల్లో లోపాలు కనబడితే సహించేది లేదని స్పష్టం చేసారు. ఈ తనిఖీల్లో రెండు బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులుండటంతో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మరో సారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ గతంలో తాను సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరించినా కొన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు పట్టిం చుకోవటంలేదని వారి తీరు మారాలన్నారు. తనిఖీల్లో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ప్రకాష్‌కుమార్ పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం తిరుపతికి చెందిన గుడి కృష్ణమోహన్ నాయుడు తనికొండ కృతిపేర రూ.25 వేలు విరాళం అందించారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు.

రైతులకు బయో మెట్రిక్ విధానంలో యూరియా

జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు

తొట్టంబేడు,నవంబర్ 12 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి, ఇలగనూరు సేవా కేంద్రాలు తంగేళ్ళ పాళెం సింగిల్ విండో ప్రాథమిక పరపతి సంఘం పరిధిలో యూరియా పంపిణిని జిల్లా వ్యవసాయాధికారి యస్,ప్రసాద్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యాదునిక పద్ధతిలో యూరియా పంపిణిని చేపట్టారన్నారు. ప్రభుత్వం వెసులుబాట్లు అందరికి దక్కాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందుకే రైతులకు బయోమెట్రిక్ పద్ధతి ద్వారా యూరియా కార్డు ఉన్న ప్రతి రైతుకు పంపిణి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. యూరియా పంపిణి చేసే వారు సక్రమంగా రికార్డులు నిర్వహించాలన్నారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయాధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనుం జయరెడ్డి,తొట్టంబేడు మండల వ్యవసాయాధికారి ఎస్.సురేంద్రరెడ్డిరైతుసేవాకేంద్రంసిబ్బంది పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సిఎం రిలీఫ్‌ఫండ్ భారీ ఎత్తును మంజూరు అవుతున్నాయి ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో ఓ బాధితునికి రూ.1,80,630ల చెక్కును శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అందిం చారు. శ్రీకాళహస్తికి చెందిన డి.మునిప్రసాద్ ఆనారో గ్యంతో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవటంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి అమర్‌నాథ్ ఆతని ఆర్థిక సమస్యను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన చొరవ చూపి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు సాధించారు. ఈ చెక్కును బుధవారం ఊరందూరు గ్రామంలో బాధితుడు మునిప్రసాద్‌కు అందించారు.

పేదవాని సొంతింటికలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త

పేదవాని సొంతింటి కలను సాకారం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టామని శాసనసభ్యుడు బొజ్జల వెంటక సుధీర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పేదలకు 3లక్షల ఇళ్ళను ప్రారంభించాలనే నేపథ్యంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ముందుగానే శ్రీకారం చుట్టామన్నారు. శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ సమీపంలో 2016లో ప్రారంభించిన టిడ్కో ఇళ్ళు నిర్మాణం కొనసాగుతూనే ఉంది. హౌసింగ్ శాఖ చే రుణం తీసుకున్న శుకబ్రహ్మాశ్రమం వద్ద క్లాసిక్ టెన్నిస్ కోర్టు' నందు హౌసింగ్ ద్వారా లబ్దిపొందిన వారి గృహ ప్రవేశానికి సుధీర్‌రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నారాయణ కాలేజీ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ప్రారంభం

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాత వార్త:

తిరుపతిలో అట్టహాసంగా నిర్వహించిన నారాయణ కాలేజీ ప్రీమియర్ లీగ్ 2025-26 ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ప్రెసిడెంట్ పునీత్ కొత్తప,తిరుపతి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎల్ సుబ్బారాయుడు ఐ పి ఎస్,శాప్ చైర్మన్ అనిమినీ రవి నాయుడు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు కేవలం పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకుల సాధనలోనే కాక విద్యార్థులను అన్ని రంగాలలో అత్యుత్తమంగా నిలిపేందుకు మరియు మానసికోల్లాసాన్ని కలిగించేందుకు క్రీడలను విధిగా ఒక పాఠ్యాంశంగా చేర్చినట్లు తెలిపారు. రవి నాయుడు మాట్లాడుతూ క్రీడలు మనలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. కళాశాల డీజీఎం కొండలరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 17 కళాశాలలోని 10,000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని, విద్యార్థి దశలో క్రీడల ఆవశ్యకతను వివరించారు. ఒలంపిక్ హాకీ క్రీడాకారిణి రజిని మాట్లాడుతూ తాను ఒక మారుమూల గ్రామం నుండి ఒలంపిక్స్ స్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశానని తాను అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం కేవలం క్రీడలతోనే సాధ్యమైందని నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు కూడా క్రీడలకు ప్రోత్సహమీస్తే భారతదేశం క్రీడల్లో అత్యుత్తమ స్థాయికి ఎదుగుతుందని తెలుపుతూ క్రీడాకారులు కూడా స్ఫూర్తితో వ్యవహరించాలని తెలిపారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లాసాన్నే కాకుండా విద్యార్థులకు గెలుపోటములను సమాన స్థాయిలో స్వీకరించే మానసిక దృఢత్వాన్ని కూడా కలగచేస్తాయని, నారాయణ విద్యాసంస్థలు ఐఐటి, నీట్ ర్యాంకుల సాధన కొరకు శిక్షణతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఎస్ వి యు రిజిస్టరు ఏం భూపతి రాయుడు,నారాయణ కాలేజీ సమన్వయకర్త బ్రహ్మజీ కోర్ డీన్ శ్రీనివాసరావు,డీన్స్ వేణుగోపాల్,చక్రవర్తి, సురేష్,ఏజీఎం అల్లం శ్రీనివాసులు,ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిజిక్స్ పాఠం బోధించిన ఎస్వీయూ వీసీ

- ఫిజికల్ కెమిస్ట్రీపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రొఫెసర్ నరసింగరావు

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వీసీ నరసింగరావు విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. వీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన ఫిజిక్స్ సుభాగాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫిజికల్ కెమిస్ట్రీ అంశంపై గంటపాటు ఎంఎస్సీ ఫిజిక్స్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఫిజికల్ కెమిస్ట్రీ చదువుకున్న వారికి పారిశ్రామిక రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇకపై పాలనాపరమైన బాధ్యతల తర్వాత ఏ చిన్న అవకాశం దొరికినా, పాఠాలు బోధించడానికి మళ్లీ ఫిజిక్స్ విభాగానికి వస్తానని వీసీ నరసింగ రావు పేర్కొన్నారు. అనేక పాలనాపరమైన బాధ్యతల మధ్య వెసులుబాటు చూసుకొని ఎంతో విలువైన సమయాన్ని ఫిజిక్స్ విద్యార్థుల కోసం వెచ్చించిన వీసీ నరసింగరావుకు ఎస్పియూ ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. గొప్ప పరిశోధకుడిగా ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థల్లో, పరిశోధన కేంద్రాల్లో పనిచేసిన అనుభవాన్ని ఫిజిక్స్ విద్యార్థులకు అందించడం పట్ల ప్రొఫెసర్ దేవప్రసాద రాజు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం శాలువా, పుష్పగుచ్చంతో వీసీ నర్సింగరావు ను ఫిజిక్స్ అధ్యాపకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి,ఫిజిక్స్ అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న నారాయణ విద్యార్థులు

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాతవార్త: స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న నారాయణ ఎ బి పి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కౌసర్,వర్షిణి ఉత్తమ విద్యార్థులుగా ఎన్నికయ్యారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 60 పాఠశాలలో పాల్గొనగా అందులో నారాయణ ఏబిపి విద్యార్థులు శ్రీ వెంకటేశ్వర ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని డీజీఎం కొండలరావు, ఏజీఎం శ్రీనివాసులు,ఆర్ ఐ వసంత కుమార్, ప్రిన్సిపాల్ షాహిద్ భాషా,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

మురళీమోహన్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్ సన్మానం

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాత వార్త: రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమల డైరెక్టర్ గా నియమితులైన మురళీమోహన్ (చిన్న బాబు)ని,బుధవారం తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గము అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న,మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని డైరెక్టర్ మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె వి చౌదరి,సెక్రటరీ రఘురాం రెడ్డి,తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ రాజు,తిరుపతి జిల్లా ఎఫ్ఎంసిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సెక్రటరీ మధుసూదన్ రావు, కొమ్మినేని మోహన్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

హేమాద్రి యాదవ్ విజ్ఞప్తి

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాత వార్త: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టళ్లలో భోజనం, వసతి తదితర మౌళిక సదుపాయాలపై మరింత దృష్టి సారించాలని ఏపీ స్టూడెంట్స్ జెఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు బుధవారం తిరుపతి పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలసి,శాలువాతో సన్మానం చేశారు. విద్యానగరం అయిన తిరుపతిలో కూడా అనేక మంది విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్నందున,వారికి శుభ్రమైన భోజనం, తాగునీరు,పరిశుభ్ర వాతావరణం,సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి విద్యార్థులు మంచి విద్యను పొందడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్య భూమిక వహిస్తున్నాయని,ఆ పథకాలను మరింత బలోపేతం చేయాలని హేమాద్రి యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెఏసీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్, ఆర్ఎస్ఏ అధ్యక్షుడు జ్యోతి ప్రకాష్,జెఏసీ నేతలు వెంకటేష్, అజయ్‌పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ దారుణం : నూకతోటి రాజేష్

సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం తగదని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ అన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సత్యవేడులో వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు. అంతకు ముందు పట్టణంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి స్థానిక నాయకులతో ఆయన కలసి నివాళులర్పించారు. అ నంతరం ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దార్ రాజశేఖర్‌కి దీనిపై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వివిధ మండలాల వైసీపీ నాయకులు ఏవీఎం బాలాజీ రెడ్డి, బిరేంద్రవర్మ, నిరంజన్‌రెడ్డి, బుజ్జి రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ, పళణి, పామాంజి రాజేష్, శ్రీధర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, వంశిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్‌రెడ్డికి గన్‌మెన్ నియామకం

సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త:

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న శంకర్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని ఓ వర్గం నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అధిష్టానానికి సమాచారం అందడంతో శంకర్‌రెడ్డి భద్రతా కారణాల దృష్ట్యా 1ప్లస్1 గన్‌మెన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.

అంధకారానికి స్వస్తి: వీధి లైట్లు ఏర్పాటుకు నిధులు!

తొట్టంబేడు,నవంబర్ 12 ప్రభాతవార్త

తొట్టంబేడు పంచాయతీలోని చిలకావారి కండ్రిగ, బంగారమ్మ కాలనీ, మయూర్ టవర్స్ రోడ్డు పంచాయతీల్లో వీధి లైట్లు వెలగక ఇబ్బందులు పడుతూ చీకటి పడితే గ్రామంలోని వీధులు అంధకారంలో మగ్గేవి. ఈ సమస్యను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల మధుసూధనరెడ్డికి వివరించారు. ఆయన వెంటనే స్పందించి మండల అభివృద్ధి అధికారి సురేంద్ర కుమార్‌కు సూచించారు. దాంతో నిధులు మంజూరు చేసారు. మండలంలోని వీధి లైట్లు సమస్య ఉన్న సిఆర్ఎన్ కండ్రిగ, రామచంద్రాపురం రోడ్డు,సాయి నగర్ కుర్లగుంట దళిత వాడ ప్రాంతాల్లో వీధి లైట్లు ఏర్పాటుకు ఆదేశించారు. ఈ మేరకు ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం సాయంత్రానికి చిలకా వారికండ్రిగ బంగారమ్మ కాలనీ మయూర్ టవర్స్ వీధుల్లో వీధి లైట్లను ఏర్పాటు చేసారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడులను ప్రజలు హర్షించారు. ఈ ఏర్పాటులో పంచాయతీ కార్యదర్శి భార్గవ్, సర్పంచ్ సుబ్బయ్య,తొట్టంబేడు సింగిల్ విండో చైర్మెన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి,చిలకావారి కండ్రిగ కృష్ణయ్యలు పాల్గొన్నారు.

పాకాల బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో పోలీసుల తనిఖీలు

పాకాల, నవంబర్ 12, ప్రభాతవవార్త పాకాల ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో బుధవారం పాకాల సర్కిల్ ఇన్స్ పెక్టర్ సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల వద్ద గల బ్యాగులను పరిశీలించడం తో పాటు అనుమానిత వ్యక్తులను విచారించారు. ఈ సందర్భంగా సిఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుడు దృష్ట్యా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో శాంతి భద్రతల దృష్ట్యా తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పాకాల మండలంలో గట్టి నిఘా భద్రత చర్యలు చేపట్టామని ఎక్కడైనా అనుమానిత వస్తువులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందివ్వాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్టీసీ కంట్రోలర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌లో పుత్తూరుకు ప్రథమ స్థానం

పుత్తూరు, నవంబరు 12 ప్రభాతవార్త :

విద్యార్థుల జీవితంలో క్రీడలు ముఖ్యమైన భాగమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ఇటీవల జరిగిన ఎస్వీ యూనివర్శిటీ పరిధిలోని అంతర కళాశాలల ఫుట్ బాల్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రోలింగ్ కప్పును సాధించింది. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో క్రీడాకారులకు జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. ఎస్వీ యూనివర్శిటీ పరిధిలో నిర్వహించిన పోటీల్లో వరుసగా మూడో సారి ప్రథమ స్థానం సాధించడం కాలేజీకి గర్వకారణమని తెలిపారు. వ్యాయామ అధ్యాపకుడు బి.సూర్యబాబు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయన్నారు. అంతేకాకుండా సమయపాలన, పరస్పర సహకారం, క్రమశిక్షణ అలవడతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, అధ్యాప కులు డాక్టర్ మన్యం నరసింహులు, ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ ఉదయ్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధికే మా మొదటి ప్రాధాన్యత

ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో పులివర్తి సుధారెడ్డి గృహప్రవేశాలు

చంద్రగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికే మా మొదటి ప్రాధాన్యత అని ఎంఎల్ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో బుధవారం ప్రదాన మంత్రి ఆవాజ్ యోజన (పిఎంఏవై) పథకంలో గృహనిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారుల గృహాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో నిరుపేదలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనలో ఎంఎల్ఏ రాజీపడటంలేదన్నారు. రూ.12 కోట్ల వ్యయంతో 40 అడుగుల వెడల్పుతో రోడ్లు నిర్మించడం జరిగింద న్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పలు ఫ్యాక్టరీలను స్థాపించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకు ముందు గృహప్రవేశాలు పూర్తి చేసిన లబ్దిదారులతో ఆమె ఆత్మీయంగా పలకరించి, సమస్యలను అడిగితెలుసుకున్నారు.

వందేమాతరం గీతానికి 150 వసంతాలు

పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చంద్రగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త: వందేమాతరం గీతానికి 150 వసంతాలు పూర్తయ్యాయని కల్నల్ కడియాల శ్రీనివాసులు అన్నారు. అగరాల వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2 ఆంధ్ర ఇంజినీరింగ్ కంపెనీ ఎన్.సి.సి. వారి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ పాలకులను ధైర్యంగా ఎదుర్కోవడంలో వందేమాతర గీతం ఒక శక్తివంతమైన ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోస్టర్ల ప్రదర్శన గావించారు. అదేవిధంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలునాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భక్తవత్సలం, సి.టి.ఓలు మోహన్ కృష్ణ, ఎన్‌సిసి స్టాఫ్ బావాజీ, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

లడ్డు ప్రసాదం కల్తీపై భూమన, వై.వి స్పందించాలి..

రేణిగుంట, నవంబర్ 12 ప్రభాతవార్త.

తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన లడ్డులో కల్తీ జరిగిందని సిబిఐ ఆధ్వర్యంలో సీట్ రిపోర్ట్ పై భూమన కరుణాకర్ రెడ్డి, వై.వి సుబ్బారెడ్డి స్పందించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అందరూ చక్రధర్ డిమాండ్ చేశారు. పవిత్ర తిరుమల పుణ్యక్షేత్రంలో పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని వైసీపీ నాయకులు అప్రతిష్ట పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీవార

పేదల సొంతింటి కల సాకారం : ఎమ్మెల్యే నెలవల

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల వారు సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అవకాశాన్ని కల్పిస్తుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మన్నారుపోలూరు గ్రామంలో బుధవారం సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఇప్పటివరకు 1400 ఇళ్లు మంజూరై ఉన్నాయని, సూళ్లూరుపేట మండలానికి సంబంధించి 557 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇరకందీవి ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని 174 మందికి బివిపాలెంలో ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆమె లాంఛనంగా గృహ ప్రవేశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్పిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పచ్చా మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

నాయుడుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డులో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు ఘనస్వాగతం పలికి గజమాల వేసి సన్మానించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ, పార్టీ సీనియర్ నాయకులు అట్లా కృష్ణారావు, గిండి సతీష్, బాలుశెట్టి, పలువురు నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యం : మట్టం శ్రావణి

గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని మొదటి హరిజన వాడలో నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 3లక్షల 192 ఇళ్లను పూర్తి చేసి ఇళ్ల యజమానులకు అందచేయం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ చేనేత అధ్యక్షుడు కటికాల శ్రీనివాసులు, ఇందుకూరు శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ అల్లం కృష్ణయ్య, యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, చెన్నూరు కృష్ణమూర్తి, కోలా అశోక్, హౌసింగ్ డి.ఈ షబ్బీర్, బాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సురేష్ మృతి పార్టీకి తీరని లోటు

గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: కామ్రేడ్ సురేష్ మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో కామ్రేడ్ సురేష్ సంతాప సభను సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సురేష్ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐలో చేరి ఎస్ఎఫ్ఐఅభివృద్ధికి కాలేజిలో ఎంతో కృషి చేసినారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, గుర్రం రమణయ్య, టి.రామిరెడ్డి, నారా గోపాల్, గోను శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు వేలూరు

పెళ్లకూరు నవంబర్ 12 ప్రభాతవార్త : పెళ్లకూరు మండలంలో ఎంఎస్ఎంఈ మరియు దమ్ము బయో ఫ్యూయల్ పరిశ్రమలశంకుస్థాపన నిమిత్తం మంగళ వారం నాడు మండలానికి విచ్చేసిన జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడుకు మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీకి నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి ఘనంగా సన్మానించడంతోపాటు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మా గ్రామానికి ఈ ఎంఎస్ఎం ఈ పరిశ్రమ రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ప్రైవేట్ పరం చేయడం తగదు : ఎమ్మెల్సీ

గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా పి.పి.పి. ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం కూటమి ప్రభుత్వం చేస్తుందని దీనివల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవు తారని ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన వస్తుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మేరిగమురళి వెల్లడించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళి ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుండి వైసీపీ నాయకులు విద్యార్థులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వైసిపి నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, జడ్పిటిసి ఊటుకూరు యామిని, భక్తవత్సలరెడ్డి, మీరారెడ్డి, గూడూరు ఎంపీపీ గురవయ్య, ఊటుకూరు మహేందర్‌రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, నాగులు, గిరిబాబు, సుభాన్, సుబ్బారావు, పలు మండలాల నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి ఆమోదంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం : ఆర్డీఓ

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త : పట్టణ నడిబొడ్డులో ఉన్న ఎల్‌టి 60 గేటు వద్ద పట్టణ ప్రజలందరి ఆమోదం తీసుకుని అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని ఆర్డీఓ కిరణ్మయి వెల్లడించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో రైల్వే అధికారులతో కలిసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు రైల్వే అధికారులతో చర్చించి అందరి అభిప్రాయాలు తీసుకుని త్వరితగతిన నిర్మాణాన్ని చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి 6 నుంచి 9 నెలల కాలం పడుతుందని చెప్పారు. కాగా, పలువురు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయగా, మరికొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణ ప్రముఖులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, తాటిపర్తి ఆదినారాయణరెడ్డి తదితరులు మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం కానీ ప్రస్తుతం ఉన్న ప్లానింగ్ వలన ఐదు రోడ్లు ప్రజా ఉపయోగం లేకుండా పోతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని కోరారు. సిఐటియు నాయకులు సాంబశివయ్య, లక్ష్మయ్యలు మాట్లాడుతూ పడమటి వైపున ఉన్న టౌన్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాసుపత్రి ఇటు వైపే ఉండటంతో అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆర్డీఓ మాట్లాడుతూ త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యంగా సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సిఐ మురళీకృష్ణ, సదరన్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలమురుగన్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చడమే సీఎం లక్ష్యం : ఎమ్మెల్యే

వెంకటగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త : పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ నగర్లో నూతనంగా నిర్మించిన గృహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. వెంకటగిరి పట్టణంలో నూతనంగ 247 గృహాలు నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో గృహాలకు నిధులు ఒక పోవడం గృహాలకు నిధులు ఇవ్వక పోవడం వల్ల అసంపూర్తిగా ఆగిపోయానే విమర్శించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మునుగోటి కోటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన విరమించే వరకు పోరాటం : నేదురుమల్లి

వెంకటగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త : పేదల వైద్యం కోసం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే ఊరుకునే ప్రసక్తేలేదని వైసిపి వెంకటగిరి నియో జకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేస్తున్నందుకు నిరసనగా వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, టెలికం సలహా మండలి సభ్యులు హరికృష్ణ, పార్టీ కన్వీనర్లు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, చింతల శ్రీనివాసులురెడ్డి, కార్తీక్‌రెడ్డి, కౌన్సిలర్లు కళ్యాణి, పూజారి లక్ష్మి, నారాయణ, శ్రీనివాసులు, మల్లీశ్వరి, సుబ్బారావు, నాయకులు సతీష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతను పరామర్శించిన ఎమ్మెల్యే

వాకాడు, నవంబర్ 12 ప్రభాతవార్త: వాకాడు మండలం దుగ్గరాజపట్నం టిడిపి ప్రధాన కార్యదర్శి దోస కాయల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. బుధవారం వాకాడు మండలం దుగరాజపట్నం టిడిపి నేత కృష్ణమూర్తి తల్లి ఇటీవల మృతి చెందింది. టిడిపి నేత, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తల్లి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన ఎమ్మెల్యే నివాళులర్పించారు. కృష్ణమూర్తికి పార్టీతో పాటు, తాను అండగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, నాయకులు అజిత్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రమీల, నెల్లూరు సుధాకర్ రెడ్డి, ద్వారక నాథ్ రెడ్డి, మోహన్ నాయుడు, దువ్వూరు జనార్దన్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, అరుణ్ కుమార్, గోవిందయ్య, రవి నాయుడు, ఎంబేటీ. పోలయ్య, వెంకటేశ్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎఎంసి ఛైర్మన్‌గా ప్రవీణ్ ప్రమాణ స్వీకారం

నాయుడుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త: నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన పార్టీ నాయకుడు ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రవీణ్‌కుమార్‌తో పాటు 11 మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, రాష్ట్ర చేనేత జౌళిశాఖ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి పరసా రత్నం, శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ కొట్టే సాయి, మనోహర్, నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు 786 రఫీ, నెలవల రాజేష్, విజయకుమార్‌నాయుడు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ కూటమిలో ఉన్న బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పూర్తిస్థాయిలో నిలపగలమని తెలిపారు. చంద్రబాబునాయుడు అనుకున్న విధంగా జనసేన పార్టీకి ప్రాధాన్యత ఇస్తూ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో కష్టపడిన ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ ఎఎంసి ఛైర్మన్ పదవిని కేటాయించడం సంతోషకరమన్నారు. తన గెలుపునకు అలుపెరగకుండా ఉయ్యాల ప్రవీణ్ కష్టపడి పనిచేశారని తెలిపారు. ఎఎంసి ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్ వినూత్నంగా మాట్లాడుతూ రాజకీయాల్లో కుటుంబాలు ప్రస్తావన అంత అవసరం కాదన్నారు. తనకు బరువైన బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు, సహకరించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా నాయకులు హరిప్రసాద్, కూటమిలోని బిజెపి, తెలుగుదేశం నాయకులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాణ స్వీకారానికి అశేష జనం: కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు అనూహ్యంగా అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఎఎంసి ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌ను పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎఎంసి కార్యాలయం వద్ద అధికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఉయ్యాల ప్రవీణ్‌కు జేజేలు పలుకుతూ నినాదాలతో హోరెత్తించారు. ఆద్యంతం ఛైర్మన్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. నాయుడుపేట ఎఎంసి వైస్ ఛైర్మన్‌గా కిలారి గోపి, డైరెక్టర్లుగా కొండూరు సౌమ్య, కోటేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల స్మశాన స్థలం ఆక్రమణ!

కోట, నవంబర్ 12 ప్రభాతవార్త: కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామంలోని గిరిజనుల స్మశాన స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకున్నారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఆనందమూర్తి ఆరోపించారు. ఆయన బుధవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గిరిజనుల స్మశాన స్థలంతో పాటు అక్కడికి వెళ్లే రహదారిని కూడా ఆక్రమించేశారని, దీనిపై పలుమార్లు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఎవరైనా గ్రామంలో గిరిజనులు చనిపోతే అంత్యక్రియలు చేయడానికి రహదారి లేదని, మరోపక్క స్మశాన స్థలం ఆక్రమణలకు గురై ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన స్మశాన స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన గళం

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వైసీపీ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సూళ్లూరుపేటలోని వినాయకగుడి సెంటర్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్డీఓ కార్యాలయంలో ఎఓ రవికుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ప్రైవేటీకరణ చేయడం సముచితం కాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను మంజూరు చేసి, అందులో ఐదు పూర్తి చేశారన్నారు. రెండు కళాశాలల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. కాగా, కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడటం మంచి పద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి, జెట్టి వేణుయాదవ్, జయకుమార్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, కలికి మాధవరెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త : ఢిల్లీలో ఉగ్రవాదుల బాంబు పేలుడు ఘటనను పురస్కరించుకుని రాష్ట్ర పోలీసు అధికారుల ఆదేశాలతో సూళ్లూరుపేటలోని రైల్వేస్టేషన్, బస్టాండు, శ్రీచెంగాళమ్మ దేవస్థానంలో సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, రైల్వే పోలీసు సిబ్బంది బాంబు స్క్వాడ్‌తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

మున్సిపల్ సిబ్బందిచే దుకాణాల్లో తనిఖీలు

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలులో భాగంగా కమిషనర్ చిన్నయ్య ఆధ్వర్యంలో బుధవారం వివిధ దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 30 కేజీల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకుని 1700 రూపాయలు జరిమానా విధించారు. అలాగే చెత్తను రోడ్డు మీద వేయరాదని, పారిశుధ్య కార్మికులకు అందజేయాలని కమిషనర్ చిన్నయ్య పట్టణ ప్రజలకు సూచించారు.

రాష్ట్రస్థాయి ఆశా వర్కర్స్ కమిటీకి సూళ్లూరుపేట మహిళలు

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు బుధవారం అనకాపల్లిలో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేటకు చెందిన ఆశా వర్కర్లు పి.లక్ష్మి, ఎం.కవితలను రాష్ట్ర కమిటీకి ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి జైలుశిక్ష

సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: వెలగలపొన్నూరు గ్రామానికి చెందిన వి.పవన్‌కుమార్ ఆగస్టు 27వ తేదీ 2023 సంవత్సరంలో మోటార్‌బైక్‌పై వస్తూ మన్నారుపోలూరు గ్రామానికి చెందిన మునస్వామిరెడ్డిని ఢీకొనడంతో అతను మృతిచెందాడు. ఇందుకు సంబంధించి మృతుని భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతికుమార్ వాదించారు. స్థానిక జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ జడ్జి సంయుక్త తీర్పు చెప్పారు. నిందితుడు పవన్‌కుమార్ 4 నెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించారు.

మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

శ్రీసిటీ (తడ), నవంబర్ 12 ప్రభాతవార్త: సూళ్ళూరుపేట పట్టణంలో అత్యా ధునిక వసతులతో నూతనంగా ప్రారంభ మైన అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నది. బుధవారం తడ మండలం అండగుండాల గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు పర్వతరెడ్డి కోటిశ్వర్‌రెడ్డి అభ్యర్థన మేరకు హాస్పిటల్ యాజమాన్యం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ.

శ్రీసిటీ (తడ), నవంబర్ 12 ప్రభాతవార్త: తడ మండలం తడ కండ్రిగ అరుంధతి వాడలో బుధవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పరిచర్ల యువరాజ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది మాదిగుల హక్కుల పోరాటం కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈనెల 17వ తేదీన హలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు కలిసికట్టుగా పాల్గొనవలసింది పిల్లుపునిచ్చారు. నాగేశ్వరరావు, ఉచ్చూరు రఘు, ఉచ్చూరు శారద, రఘు, నాగరాజు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ పరిశీలన : తడ మండలం అక్కంపేట గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ ని తిరుపతి జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శంకరయ్య సందర్శించారు. ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణంలో బాలికల వసతి గృహం పునర్నిర్మాణంకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలియజేశారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి సిఆర్ఎంటి గోపీనాథ్ ఉన్నారు.

శ్రీసిటీ (తడ) 3

ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యత ఎక్కడ

దొరవారిసత్రం, నవంబర్ 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏకొల్లు గ్రామంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల హాస్టల్‌కు సిఆర్‌పి 26 లక్షలు మంజూరైనట్టు సోషల్ వెల్ఫేర్ ఏఈ తెలిపారు. హాస్టల్లోనే స్టడీ అవర్ ఫ్లాట్ ఫారం, హాస్టల్ భవనానికి రంగులకు, హాస్టల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచడం కొరకు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణంలో నాసిరకం ఇటుక ఉపయోగించే కలవలో ఇసుక శాతం ఎక్కువగా ఉండడం సిమెంటు లేకపోవడం ఏంటని కొందరు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యత పాటించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు (నగరి), నవంబరు 12 ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను నెరవేరుస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. బుధవారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 లక్షల గృహాలకు అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామూహిక గృహ ప్రవేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నగరి మునిసిపాలిటీలోని చింతలపట్టెడలో మంజూరైన ఇళ్లను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భానుప్రకాశ్ గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో పిఎంఎవై-ఎన్‌టిఆర్ పథకం కింద 3 లక్షలకు పైగా ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించామని తెలిపారు. ఇందులో నగరిలో 552, పుత్తూరులో 97 పూర్తి చేసినట్టు తెలిపారు. కొత్తగా నగరి మునిసిపాలిటీలో 460 ఇళ్లు, పుత్తూరు మునిస